నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
18 వ వసంతంలోకి
శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు 9


# నిబంధనలకు తూట్లు...!

- అడ్డగోలుగా సెల్లార్ల తవ్వకాలు
- అనుమతులు లేకుండా నిర్మాణాలు
- నోటీసులతో సరిపెడుతున్న అధికారులు
- డీసీపీ ఆఫీస్ పక్కనే సెల్లార్ తవ్వకాలు, హయత్ నగర్‌లో నాలాలపై నిర్మాణాలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా భవనాలను నిర్మిస్తున్నారు. అడ్డగోలుగా సెల్లార్ల తవ్వకాలు జరుపుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులతో సరిపెడుతున్నారు. ఆయా డివిజన్ల పరిధిలో అనేక చోట్ల నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవనాలకు సెల్లార్ తవ్వకాలు చేపట్టారు. వీటితో పాటు విచ్చలవిడిగా సెల్లార్లు నిర్మిస్తున్నారు. పర్మిషన్లు లేకుండా అక్రమ, నాలాలపై నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు దారితీస్తున్నది. పర్మిషన్లకు పాతర.. మిగతా 2లో


ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో

## ఘనంగా అయ్యప్ప పడి పూజ

హాజరైన ప్రముఖులు, వేలాది మంది అయ్యప్ప స్వాములు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మోండా మార్కెట్ లోని టకార బస్తీ నివాసం వద్ద అయ్యప్ప పడి పూజ ఘనంగా జరిగింది. మిగతా 2లో




నిర్వహణ లేక...నిరాదరణకు గురవుతున్న

## 'శ్రీప్రసన్నాంజనేయ దేవాలయం'

- శిథిలావస్థకు చేరిన 'ధ్వజస్తంభం'...!
- 6 నెలలుగా...జాడ లేని ఆలయ ఈఓ
- ఆలయానికి...రోజు రోజుకు తగ్గిపోతున్న భక్తుల సంఖ్య
- కొత్త ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని భక్తులు, కాలనీవాసుల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మౌలాలి జవహార్ నగర్ కాలనీలో అత్యంత ప్రసిద్ధి గాంచిన ' శ్రీ ప్రస న్నాంజ నేయ దేవాలయం నిర్వ హణలో దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి కొట్టొచ్చినట్టు కన పడు తోంది. ఒకప్పుడు భక్తుల ఆదరణతో మౌలాలి ప్రాంతంలో మకుటాయ మానంగా నిలిచిన ఈ దేవాలయం, నేడు నిర్వహణలో అధికారుల నిర్లప్తత కార ణంగా మసకబారు తుంది. దీంతో భక్తులు, స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈఓ నిర్లక్ష్య వైఖరి, పని తీరు పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జవహర్ నగర్ కాలనీలో ఓ కొండపైన చిన్నపాటి ఆంజనేయ స్వామి గుడి ఉండేది. అప్పట్లో కాలనీవాసులు దేవాలయ కమిటీని ఏర్పాటు చేసుకుని ఈ గుడిని మరింత అభివృద్ధి చేసు కున్నారు. ఈ ఆలయం దినదిన ప్రవర్ధ మానమై భక్తుల రాకపోకలతో కళ కళలాడింది. మిగతా 2లో

# అన్ని చెరువులను సుందరీకరిస్తున్నాం...

గుర్నాథం,కైదమ్మ కుంట చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరిస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శుక్రవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం,కైదమ్మ కుంట చెరువుల సుందరీకరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ,స్థానికులతో కలిసి పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ గౌతమ్ గౌడ్, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, నాయకులు సుదేశ్,నాగరాజు ,గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మౌన ముని, మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు డా. మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

# ఆల్వాల్ కాంగ్రెస్ క్యాడర్



ఆల్వాల్, మేజర్ న్యూస్. : మౌనముని, మృధుస్వభావి, దేశ ఆర్థిక స్థితిని తన సంస్కరణలతో ముందుకు నడిపిన మహా మేధావి, ఆర్థిక నిపుణులు, భారత మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటు అని కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, అన్నారు. శుక్రవారం నాడు ఆల్వాల్ కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26 న, పాక్ లోని చోక్వాల్ లో జన్మించారు. 2004-2014 వరకు ప్రధానిగా , నెహ్రూ, ఇందిరా, మోడీ తర్వాత అత్యధిక కాలం దేశ ప్రధానిగా కొనసాగారని, 33 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యులుగా కొనసాగారన్నారు. 1991 : లో రాజ్యసభ సభ్యులుగా రాజ్య సభలో కొనసాగారన్నారు.మాజీ భారత ప్రధాని దివంగత పి. వి. నర్సిహ్మా రావు హయామ్ లో ఆర్థిక శాఖ కేంద్ర మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్తాను గాడిలో పెట్టిన మహా ఆర్థిక శాస్త్రం వేత్త, ఆర్థిక నిపుణులు అని కొనియాడారు. ఆర్థిక శాఖ సలహాదారుగా, భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, దేశాన్ని ఆర్థిక రంగంలో పరుగులు పెట్టించిన ఘనత డా. మన్ మోహన్ సింగ్ దే నని అన్నారు.అన్నారు.వారి మరణాన్ని కాంగ్రెస్ పార్టీ జిర్ణించుకోలేదని అన్నారు. ఆయన దేశ ప్రధానిగా, ఆర్థిక రంగ నిపుణి గా దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. దేశం ఆర్థిక మాన్ నుండి బయటి పడేందుకు గతం లో ఆయన ప్రవేశ పెట్టిన ఆర్థికధ్యం నుండి బయట పదెందుకూరు ఆయన ఎన్నో సంస్కరణలను ప్రవేశ పెట్టారాన్నారు. కార్యక్రమం లో ఎన్. అశోక్ రెడ్డి, సి. ఎల్. యాదగిరి, సంజీవ్ కుమార్, కృష్ణ గౌడ్, శివ కుమార్, సాయి కుమార్, శివ శంకర్, నాగేశ్వర్ రావు, బాల మల్లేష్,, సురేందర్ రెడ్డి, ఎం.. వి. సూర్య కిరణ్, జి. రాజయ్య, శ్రీ శైలం యాదవ్, నజీర్, శకుంతల నాయుడు, లక్ష్మి, రామ, సంతోష్ రెడ్డి,రాజ్ సింహ రెడ్డి, శివ భాస్కర్,, సంతోష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు తూట్లు...!



**మొదటిపేజీ తరువాయి...**
నిబంధనల ప్రకారం హెచ్ఎండీఏ నుంచి అనుమతులు పొందని బహుళ అంతస్థుల భవనాలకు సెల్లార్ తవ్వకాలు నిషేధం. 200 చదరపు గజాల నుంచి 750 చదరపు గజాల స్థలంలో భవనాలు నిర్మించాలంటే స్థలాన్ని పార్కింగ్ కోసం వదలాలి. 751 చదరపు గజాల నుంచి 2500 చదరపు గజాల స్థలంలో కొంత స్థలాన్ని పార్కింగ్‌కు, రెండు గదులు నిర్మించుకోవచ్చు. కానీ, గ్రౌండ్‌ఫ్లోర్ పేరిట భూమి లోపల 8 నుంచి 10 మీటర్ల లోతు వరకు తవ్వుతూ యథేచ్ఛగా సెల్లార్లు నిర్మిస్తున్నారు. దీనికి తోడుగా భహుళ అంతస్తులపై కూడా పెంటౌస్‌లు నిర్మిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు యథేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

డీసీపీ ఆఫీస్ పక్కనే సెల్లార్ తవ్వకాలు..


ఎల్బీనగర్ పరిధిలోని రాక్‌టౌన్ కాలనీలో నిర్మిస్తున్న డీసీపీ ఆఫీస్ పక్కన ఓ అక్రమ నిర్మాణం కొనసాగుతున్నది. ఇక్కడ సెల్లార్ పెద్ద ఎత్తున్న తవ్వుతుండగా, అందులో ఉన్న బండరాళ్లను బాంబులు పెట్టి పేలుస్తుండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పక్కనే పలు అపార్ట్‌మెంట్లు ఉండడంతో ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని అంటున్నారు. డీసీపీ ఆఫీస్ పక్కనే ఇలా అక్రమ నిర్మాణం చేస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే తనకు భడా నాయకులు తెలుసని సదరు నిర్మాణదారుడు చెబుతుండడం విశేషం. దీనికి తోడుగా పెద్దపెద్ద నాయకులు ఇందులో ఇన్‌వాల్వు అయ్యి నిర్మాణాలను త్వరగా చేయాలని, ఎవరైనా అడ్డు వస్తే తాము చూసుకుంటామని చెబుతుండడంతో ఎవరూ అడ్డు చెప్పడం లేదు. ఇక్కడే మరోచోట పవన్‌సాయి ఆస్పత్రి ముందు సెల్లార్ నిర్మాణం కొనసాగుతోంది. ఈ విషయాలు అధికారులకు తెలిసి కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని పలువురు అంటున్నారు.

నాలాపై నిర్మాణం..

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అనుమగల్ హయత్ నగర్‌లో మునుగనూరుకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన హెచ్‌పీ గోడౌన్ పక్కన నాలాపై అక్రమ నిర్మాణం చేపట్టారు. దీని గురించి స్థానిక ప్రజలు అడుగగా తమకు అన్నీ పర్మిషన్లు ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. మరికొన్ని చోట్ల రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టి, సున్నాలు వేసుకుని అందులో ఎన్నో ఏండ్ల నుంచి ఉంటున్నామని చెప్పడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఈ ఘటనలు గతంలో పేపర్లలో రావడం కూడా తెలిసిన విషయమే. కాగా, నాలాలపై నిర్మాణాలు, అక్రమ సెల్లార్ల తవ్వకాలపై సంబంధిత అధికారులను అడుగగా, తమ దృష్టికి రాలేదని, వస్తే చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### నిర్వహణ లేక...నిరాదరణకు గురవుతున్న

# ‘శ్రీప్రసన్నాంజనేయ దేవాలయం’



**మొదటిపేజీ తరువాయి...**
స్వామి వారి హుండీ కానుకలు పెరిగి ఆదా యం పెరగడంతో, తదుపరి దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్ళింది.అప్పటి నుండి ఈఓ ఆధ్వర్యంలో దేవాలయ నిర్వహణ కొనసాగు తుంది. ఈ దేవాలయంలో కర్రతో తయారు చేయబడిన ధ్వజస్తంభం శిధిలావస్థకు చేరు కుంది. ఇది అశు భసూచకమని, దీని స్థానంలో కొత్త ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని భక్తులు , స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ధ్వజస్తంభం శిధిలమై వేలాడుతుండటం మంచిది కాదని భావిస్తున్న భక్తులు గుడికి రావటం తగ్గించే శారు. రోజు రోజుకు ఆలయానికి వచ్చే భక్తులు సంఖ్య తగ్గిపోయి,స్వామి వారికి భక్తులు సమర్పించే హుండీ కానుకలు తగ్గి పోతున్నా ‘ఈఇ’ పట్టించుకోవడం లేదని పలు వురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల కోసారి కూడా ఈఇ ఆలయానికి రావడం లేదని, దేవాలయ నిర్వహణ బాధ్యత లు చూసుకోవాల్సిన ఈఓ జాడ లేక పోవడం తో, ఇంక తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్ధం కావడం లేదని భక్తులు వాపోతున్నారు. ఇకనైనా ఆలయ ఈఓ భాగలక్ష్మీ స్పందించి, వెంటనే ఈ ఆలయాన్ని సందర్శించి గుడి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా శిధిలమైన ధ్వజ స్తంభం మార్చి, దాని స్థానంలో కొత్తది ఏర్పా టుకు సత్వర చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు, భక్తులు కోరుతున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి ఘనంగా నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎల్బీ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, జీహెచ్?ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజి గూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్, మల్లారపు షాలిని పాల్గొని మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డా. మన్మోహన్ సింగ్ గారిని స్మరించుకుంటూ ఆయన మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం సుజాత రెడ్డి, బండ సురేందర్ రెడ్డి, మంజుల రెడ్డి, యం డి జానిమియా, పన్యాల జైపాల్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బబ్బురి ఆనంద్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, మొకిళ్ల వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జహంగీర్ బాబు గౌడ్, బాలు నాయక్, పంతు నాయక్, సిల్మర్తి శేఖర్, దుబ్బాక గోపాల్ రెడ్డి, భుజంగ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఇరిగే రమేష్, గౌస్, ప్రహ్లాద రాజు, తిరుమల రెడ్డి, ప్రమీల, గౌరీ, పుష్ప, హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చేపట్టిన సంస్కరణల వల్ల ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది : బొంగునూరి శ్రీనివాస్



దుండిగల్ మేజర్ న్యూస్ : మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందని, అయన మరణం దేశానికి తీరని లోటు అని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ దుండిగల్ పరిధిలోనీ గండి మైసమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పులమల వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకుల కిషోర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రాము గౌడ్, యాదిరెడ్డి, బండ నరసింహ, మైసిగారి శ్రీనివాస్, జక్కుల మల్లేష్, పరశురాం గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు కుమార్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదానంద్, పోచి మహేష్, కాంగ్రెస్ నాయకులు సాదు యాదవ్, ముత్యం రెడ్డి, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో

# ఘనంగా అయ్యప్ప పడి పూజ

**మొదటిపేజీ తరువాయి...** సికింద్రాబాద్ తో నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్తి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రత్యేక అలంకారంతో రూపుదిద్దుకున్న మహా పడి వద్ద భజనలు, వివిధ వేషధారులు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎం ఎల్ సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, శాసనసభ్యులు కే.పీ.వివేకానంద్, ముఠా గోపాల్, నేతలు ఎర్రోళ్ళ శ్రీనివాస్, తలసాని సాయి కిరణ్, జైసింహ కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీ. ఆర్.ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ ఆద్వర్యంలో జరిగిన ఈ అయ్యప్ప పూజా కార్యక్రమంలో యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, త్రినేత్ర గౌడ్ లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రిగా దేశానికి వెలకట్టలేని సేవలందించారు : ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా దేశానికి వెలకట్టలేని సేవలందించారని, అయన అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గూడవరమ్మ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ శ్రద్ధాంజలి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థికవేత్త మాజీ భారతదేశ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. ప్రధానమంత్రిగా పది సంవత్సరాలు యూపీఏ ప్రభుత్వాన్ని దిగ్గజయంగా నడిపి అనేక సంస్కరణలు గ్రామీణ ఉపాధి సమాచార చట్టం ఆధార్ కార్డులు, ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ ప్రకటింప చేయడం జరిగిందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన గొప్ప వ్యక్తి, నిరాడంబరుడు, నిగర్వి, ప్రజా సేవకుడు, భారతమాత ముద్దుబిడ్డ మన్మోహన్ సింగ్ ను కోల్పోయిందన్నారు. వారి కుటుంబానికి కార్మిక వర్గం, ప్రజలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం జనార్ధన్, మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, రేవంత్ రెడ్డి యువసేన సాయి, ప్రవీణ్ గౌడ్, మహిళా నాయకురాలు మంగా, సులోచన, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# స్టాన్లీలో అట్టహాసంగా ప్రారంభమైన 9 వ అంతర్జాతీయ రైస్ - 2024 సదస్సు

- వివిధ దేశాల నుండి సదస్సులో పాల్గొన్న ప్రముఖులు
- మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు పుష్పాంజలి ఘటించిన యాజమాన్యం






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ , స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చాపల్ రోడ్డులోని కళాశాలలో తొమ్మిదో అంతర్జాతీయ సదస్సు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రీసెర్చ్ ఇంటిలిజెంట్ కంప్యూటర్ ఇన్ ఇంజనీరింగ్ (రైస్ 2024 ) పేరిట రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సు లో మొదటిరోజు వివిధ రంగాల ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కళాశాల కోలాహలంగా మారింది. సదస్సు ప్రారంభానికి ముందు దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి అతిధులు , యాజమాన్యం పుష్పాంజలి ఘటించారు.

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ మరియు యూనివర్సిటీ ఆఫ్ డాన్ బాస్కో ఎల్ సాల్వడార్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు కు కన్వీనర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం స్వప్న అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ .న్యూఎన్ హంసంగ్( హెడ్, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్, హనోయ్ యూనివర్సిటీ ఆఫ్ ఇండస్ట్రీ, వియత్నం) మాట్లాడుతూ .. సైన్స్ మరియు టెక్నాలజీ అభివృద్ధి అనేది పరస్పరము ఇచ్చిపుచ్చుకోవడం వలన అభివృద్ధి అవుతుందన్నారు. కంప్యూటర్ రంగంలో నేడు కృత్రిమ మేధ అనేది ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని చెప్పారు. కృత్రిమ మేధవలన ఎన్నో పరిష్కరించడానికి వీలు కానీ సమస్యలను కూడా అతి సులభంగా పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు మరొక గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ మిథున్ చక్రవర్తి (లింకన్ యూనివర్సిటీ, మలేషియా) మాట్లాడుతూ ... గణన శాస్త్రానికి సంబంధించిన పరిశోధనలు ఇంజనీరింగ్ పరిజ్ఞానం పెరగడానికి ఎంతో సహకరిస్తాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధవలన నేడు సమాచార భద్రత అనేది రూఢీ చేయబడిందని చెప్పారు. సమాచారాన్ని సేకరించడం మరియు విశ్లేషించడం మొదలగు ముఖ్యమైన పనులను కృత్రిమ మేధ ద్వారా ఎంతో సులభంగా చేయగలమని గుర్తు చేశారు. ఈ కాన్ఫరెన్స్ నందు



కృత్రిమ మేదతో కూడిన అనేక చర్చలు జరగాలని కోరారు. మరొక వక్త డాక్టర్ అతుల్ నేగి (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ) కార్యక్రమం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిషప్ డా, ఎం.ఏ. డేనియల్, కళాశాల చైర్మన్ కె. కృష్ణారావు, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ టి రాకేష్ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యులు ఆర్ ప్రదీప్ రెడ్డి ,డా. సత్య ప్రసాద్ లంక, ప్రిన్సిపాల్ డా.. ఎ.వినయ్ బాబు, డీన్ అకడెమిక్స్ డా. వి.అనురాధ , డైరెక్టర్ ఎ .రమేష్ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రోగ్రామ్ చైర్ డా. విజయేందర్ కుమార్ సోలంకి.

కన్వీనింగ్ టీమ్: డా. ఎం. స్వప్న, డా. శివాని యాదవ్, డా. జి. కార్తిక్ మరియు వందలాది విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్లు , ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# మాజీ ప్రధానికి నివాళులు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సింగరేణి చౌరస్తా వద్ద మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మలక్పేట్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక వేత దేశంలో రెండుసార్లు ప్రధానమంత్రిగా చేసి అభివృద్ధి పథంలో దేశాన్ని నడిపించిన బహుముఖ ప్రజ్ఞాశాలి హార్దిక పితామహుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఆయన హాయంలో యూపీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో దేశంలో ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం, కనీస విద్యా హక్కు చట్టాలన్ని అమలు చేసి దేశ ప్రజల మన్నలను పొందిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు.ఆయన మరణం దేశానికి తీరని లోటని , ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.

### మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ నేతలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ :యాకుత్పురా నియోజవర్గం పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కోట్ల లడ్డు పటేల్. కోట్ల లడ్డు పటేల్ మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను.దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు అతను తన జ్ఞానం మరియు భారత దేశ ఆర్థిక వృద్ధికి చేసిన అమూల్యమైన కృషికి ఎల్లప్పుడూ గుర్తుండి పోతారు.అతను అత్యద్భుతమైన పెద్దమనిషి దయగలవాడు,మృదువుగా మాట్లాడేవాడు, మర్యాదగలవాడు మరియు వినయం.ఆయన నిజమైన కాంగ్రెస్ వాది,ఒక లెజెండ్,ఆయన మరణం భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో యాకుత్పురా ఇన్చార్జి రవి రాజ్ ఐఎస్ సదన్ డివిజన్ ప్రెసిడెంట్ నాగరి దాస్ సంతోష్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ గని భాయ్, కుర్మగూడ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్,గోవర్ధన్,ఫిరోజ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,శశి యాదవ్,పవన్ కళ్యాణ్ యాదవ్,ఎస్.టి సెల్ నాయకులు శంకర్, రమేష్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ సాయి కిరణ్ యాదవ్, కోక కార్తీక్,దినేష్,విష్ణు,చిన్న,రాహుల్,మహిళా కాంగ్రెస్ వెంకటమ్మ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నివాసంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్ర పఠానికి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కొద్ది సేపు మౌనం పాటించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా భవాని శంకర్ మాట్లాడుతూ ఆర్థికంగా అలాగే ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న భారత దేశాన్ని గాడిన పెట్టడానికి ఆయన అనుభవాలతో సంస్కరణలు తీసుకవచ్చి దేశ పురోగతకి పాటుపడిన నాయకులు మన్మోహన్ సింగ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి గ్యార నాగరాజు, నేతలు దేవేందర్, డి.యాదయ్య, సుందర్ రాజ్, మలాకి, బెన్నార్, సాయి, ఫరినా బేగం, కిరణ్, మార్టెన్ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా రాష్ట్ర సెయిలింగ్ పోటీలు..

## అగ్రస్థానంలో గోవర్ధన్, శ్రవణ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ పోటీలు హైదరాబాద్ హుస్సేన్ సాగర్ జలాలపై సందడిగా సాగుతున్నాయి. శుక్రవారం రెండో రోజు పోటీల్లో టాప్ సీడెడ్ సెయిలర్లు సత్తా చాటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సబ్ జూనియర్ సెయిలర్లు ఆప్టిమిస్ట్ క్లాస్ ఆఫ్ బోట్లలో, జూనియర్ సెయిలర్లు ఐఎల్‌సీఏ4 లేజర్ క్లాస్ బోట్లలో పోటీ పడ్డారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన గోవర్ధన్ పల్లార సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ విభాగంలో స్థిరమైన ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతూ స్వర్ణ పతకానికి చేరువ అవుతున్నాడు. ఇదే విభాగంలో హైదరాబాద్‌కు చెందిన దీక్షిత కొమరవెల్లి రెండు అద్భుతమైన విజయాలు సాధించింది. ఆ తర్వాత ఫామ్‌ను కోల్పోయి రెండు రేసుల్లో నిరాశ పరిచినప్పటికీ మొత్తంగా రెండో స్థానంలో కొనసాగుతోంది. బాలికల జూనియర్ ఫ్లీట్‌లో విభాగంలోనూ దీక్షిత రెండు రేసుల్లో గెలిచినా రెండో రోజు చివరకు మూడో స్థానానికి పడిపోయింది. ఆమె సోదరి లాహిరి కొమరవెల్లి సబ్ జూనియర్ ఓవరాల్



ఆప్టిమిస్ట్ విభాగంలో మూడో స్థానంలో ఉంది. జూనియర్ లేజర్ ఫ్లీట్‌లో నల్లగొండ కు చెందిన శ్రవణ్ కత్రావత్ కూడా ఒక రేసు మినహా అన్నింటినీ గెలిచి అగ్రస్థానంలో నిలిచాడు.టాప్ సీడ్ మాన్య రెండు విజయాలతో బాలికల జూనియర్ లేజర్ ఫ్లీట్‌పై తన పట్టును నిలుపుకుంది. నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన భాను రెండో స్థానంలో,పార్సీ పాఠశాలకు చెందిన జ్ఞానేశ్వరి మూడో స్థానంలో నిలిచారు. రెండో రోజు తర్వాత పాయింట్ల పట్టిక: సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ గోవర్ధన్ పల్లార హైదరాబాద్ 9 దీక్షిత కొమరవెల్లి హైదరాబాద్ 10 లాహిరి కొమరవెల్లి హైదరాబాద్ 10 జూనియర్ బాలుర లేజర్: శ్రవణ్ కత్రావత్ నల్గొండ 3డేనియల్ రాజ్ కుమార్ హైదరాబాద్ 8 గణేష్ పీర్కట్ల శ్రీకాకుళం 11 జూనియర్ బాలికల లేజర్: మాన్య రెడ్డి హైదరాబాద్ 4 తనుజా కామేశ్వర్ హైదరాబాద్ 6 దీక్షిత కొమరవెల్లి హైదరాబాద్ 6

**IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS CUM IV ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT L.B NAGAR**
**O.S.No. 655 of 2024**

**Between:**
1. Bandari Sharadha, W/o. Late. B. Vijay Kumar, Aged about : 60 Years, Occ : House wife,
2. Bandari Vinod Kumar, S/o. Late B. Vijay Kumar, Aged about : 41 years, Occ : Business,
3. Bandari Naresh, S/o. Late B. Vijay Kumar, Aged about : 39 years, Occ : Business,
4. Bandari Naveen , S/o. Late B. Vijay Kumar, Aged about : 37 years, Occ : Business, No. 1 to 4 are R/o. H.No. 11-41, Pragathi Colony, P & T Colony, Dilsukhnagar, Hyderabad-500060, Ranga Reddy District, Telangana

**...Plaintiffs**

**And**

1. The Tahasildar/The Mandal Revenue Officer, Saroornagar Mandal, R.R. District.
**2. All concerned**

**...Defendants**

To, All Concerned

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of the deceased Late Sri Bandari Vijay Kumar, S/o. Late. B. Babu and further declare that the plaintiffs are the absolute owners and possessors of the suit schedule property. The above suit is posted on 08-01-2025. If any person or persons having any question/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble court at 10:30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

**SCHEDULE 'A' PROPERTY**

All that the piece and parcel of the house Bearing No. 11-41, New and Old No. 9-36, admeasuring 37 Sq. yards, situated at Pragathi Nagar, P & T Colony, Gaddiannaram Grampanchayat, Ranga Reddy District and bounded : **North** : Portion of H.No. 11-41 of Second Party **South** : Portion of H.No. 11-40 of Mohd. Aziz **East** : Neighbors House **West** : Road

**//By order of the Hon'ble court//**
**I. Sridhar** Advocate
# 9-33/44, 3rd Floor, Lingala Complex, Dilsukhnagar, Hyderabad-500060
Phone: 99510 18275
**Counsel for Plaintiffs**

# శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి రథోత్సవం

▶▶ జీటీఎస్ దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా సాగిన శోభాయాత్ర ▶▶ విద్యుత్ దీపాల వెలుగులో ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు, సన్నాయి, డోలు వాయిద్యాలు ▶▶ అడుగడుగునా హారతులు పట్టిన స్థానిక మహిళలు ▶▶ హాజరైన ప్రముఖులు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఆద్యంతమూ ఆధ్యాత్మికత పరవళ్లు తొక్కిన ఆ దృశ్యం అద్భుతం, సుందర మనోహరం, ...అత్యంత శోభాయమానంగా, అంగరంగ వైభవంగా సాగిన హరిహర పుత్ర శ్రీ అయ్యప్పస్వామి వారి రథోత్సవ శోభాయాత్ర చూపరులను అబ్బుర పర్చింది. ఆద్యంతమూ భక్తులను పరవశింపజేసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం వద్ద గురువారం రాత్రి జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఉత్సవ మూర్తి రథోత్సవం చూసిన వారిని ఔరా!...అనిపించేలా, ఆ హరిహర సుతుడే స్వయంగా వేంచేసాడా అన్నట్లుగా, ఇది అసలు జీటీఎస్ కాలనీయేనా లేక శబరిమలా అన్నట్లుగా భక్తులను పరవశింపజేసింది. ఆద్యంతమూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, అత్యంత భక్తి ప్రపత్తుల మధ్య ఊరేగింపు యాత్ర ఘనంగా, వైభవోపేతంగా సాగింది. రథోత్సవ ఊరేగింపు యాత్ర సాగిన పుర వీధుల్లో స్థానికులేగాక పరిసర ప్రాంతాల మహిళలు అడుగడుగునా స్వామి వారికి హారతులు పట్టారు. 'స్వామియే శరణం అయ్యప్పా' అనే నినాదాలు మిన్నుముట్టాయి. స్వామివారి రథం ముందు భాగంలో విద్యుత్ దీపాల వెలుతురులో సాంప్రదాయ వస్త్రధారణలో కళాకారుల నృత్యాలు, సన్నాయి, డోలు వాయిద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జి.సుధాకర్, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.నవీన్ యాదవ్, మధురానగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, పరిసర ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవ మహోత్సవాల ముగింపు



ఎర్రగడ్డ,మేజర్ న్యూస్.. అయ్యప్ప 16వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సములు అత్యంత వైభవోపేతంగా ముగిసాయి. ఈ మేరకు బోరబండ డివిజన్ సైట్ 2లో గల శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర దేవాలయంలో కొలువు దీరిన అయ్యప్పస్వామికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అభిషేకం, లక్షపుష్పార్చన, రుద్రాభిషేకంతో కొలచిన ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు చివరి రోజైన గురువారం 18 కలశాలతో అయ్యప్పకు మహాపడి పూజ సమర్పించారు. అనంతరం పరిసరాల వీధులలో అంగరంగవైభవంగా జరిగిన అయ్యప్ప రథ యాత్రలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. శివపార్వతులు, కుమారస్వామి, వినాయకుడు, అయ్యప్ప స్వామి వేషధారణలు అందరిని ఆకట్టుకోవడంతో పాటు భక్తిపారవస్యంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించిన నాటి నుండి ప్రతీయేడు నిర్వహిస్తున్న వార్షిక మహోత్సవం భక్తుల సహాకారంతో జయప్రదం అవుతుందని పేర్కొంటు వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్, సభ్యులు బాలకృష్ణ , కాశీరావు, విజయ్‌కుమార్, తివారి, సత్యనారాయణ, నాగరాజు, సోమేశ్, గోవింద్, సురేష్ , బబులు గౌడ్, నవీన్, మధు, శ్రీను , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు రవి కుమార్ యాదవ్ ఘన నివాళులు




కొండాపూర్,మేజర్ న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి, రాజనీతజ్ఞుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు. కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రవి కుమార్ యాదవ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, దేశానికి ఆయన చేసిన సేవ, రాజకీయ జీవితం వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పార్టీలకతీతంగా ఎవరెన్ని విమర్శలు చేసినా మౌనంగా తన పనిని తాను చేసుకుంటూ అంతే మౌనంగా తన జీవన ప్రస్థానానికి వీడ్కోలు పలికారని చింతించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, రాజు, రమేష్, కుమార్ యాదవ్, పద్మ, రేణుక, మహేష్, రాజు, ప్రదీప్, మహేష్ , మధు, మనోజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో శుక్రవారం చికిన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన చికెన్‌ను సరసమైన ధరలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ హమీద్, మీర్జా, అస్లం, బేగ్, అబ్దుల్ సలీం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు : జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కన్ను మూయడం దేశానికి తీరని లోటని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.కృష్ణ, మిరియాల రాఘవరావు, కృష్ణ ముదిరాజ్, మన్నెపల్లి సాంబశివరావు, ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గఫర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, సంగారెడ్డి, రవి కుమార్, కార్తీక్ గౌడ్, వెంకట్ రెడ్డి, పోచమ్మ, శివ గౌడ్, యాదగిరి, లక్ష్మణ్, బాలరాజ్ ముదిరాజ్, భారత్, జావీద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముషారఫ్, శివానంద రెడ్డి, సుస్మిత, యూత్ నాయకులు దుర్గేష్, సాయి కిషోర్, కృష్ణ, యాదయ్య, సుధాకర్, నజీర్, వెంకటేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, రాజు, జయ సాయి, సతీష్, మహిళలు పార్వతి, జయ, మౌనిక, నాగమ్మ, కల్పన, స్వాతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిమల అయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్ఠ వార్షికోత్సవం



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ సాయిరాంనగర్ సాయిబాబానగర్ లోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠ వార్షికోత్సవం శుక్రవారం శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపి ఈటెల రాజేందర్,ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2000వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, కార్యదర్శి హరినాథ్ రెడ్డి,కోశాధికారి శేఖర్,సంయుక్త కోశాధికారి ప్రసాద్,సీనియర్ నాయకులు బండారి నీలంరెడ్డి,నాయకులు మర్రి మోహన్ రెడ్డి,షేర్ మణెమ్మ పాల్గోన్నారు.

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డిని కలిసిన మస్తాన్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివచరణ్ రెడ్డిని కలిశారు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు. మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సలీమెద్దీన్ తో కలిసి శివచరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిచి బాధ్యతలు తీసుకున్న శివచరణ్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. శివచరణ్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో యూత్ కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి అకాక్షించారు. అల్లాపూర్ డివిజన్ నాయకుడు సతీష్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు శివచరణ్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## 29న మన్నె సుబ్రమణ్యం సంతాప సభ

కాప్రా,మేజర్ న్యూస్..ప్రముఖ వ్యాపారవేత్త,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మన్నె సుబ్రమణ్యం సంతాప సభ ఉప్పల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు టీజికే మూర్తి అద్వర్యంలో ఈసీఐఎల్ లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ పోలిట్ సభ్యులు బక్కిన నర్సింహులు,అరవింద్ కుమార్ గౌడ్,టీటీడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి,జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోస్న పాల్గోంటారని తెలిపారు.ఈ సంతాప సభ కార్యక్రమానికి ఉప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గోన్నాలని రాష్ట్ర సీనియర్ నాయకులు నిరుగొండ సతీష్ కోరారు.

# ఎగ్జిబిషన్‌కు శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లు



కె. నిరంజన్,ఉపాధ్యక్షులు,ఎగ్జిబిషన్ సోసైటీ

- సోసైటీ ఉపాధ్యక్షులు కె. నిరంజన్
- నుమాయిష్‌లో 2,200 స్టాళ్ళ ఏర్పాటుకు కసరత్తు పూర్తి
- 300 మంది వాలంటీర్లతో ప్రత్యేకంగా విధుల నిర్వహణ
- సందర్శకుల సౌకర్యార్థం ఉచితంగా 8 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ సదుపాయం
- ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పారిశుద్ధ్య పరిశుభ్రతకు పెద్దపీటం
- 24 గంటలపాటు ఇంటర్నల్ సెక్యూరిటీ ద్వారా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జనవరి ఒకటవ తేదినుంచి ఫిబ్రవరి,16వ తేదివరకు జరిగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఎగ్జిబిషన్ సోసైటీ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని,ఈనెల 29వ తేదిన సోసైటీ కార్యాలయంలో ప్రత్యేకంగా విలేకరుల సమావేశంలో నుమాయిష్‌కు సంబంధించి చేపట్టిన అన్ని రకాల ఏర్పాట్లపై, ఎగ్జిబిషన్ సోసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా వివరించడం జరుగుతుందని ఎగ్జిబిషన్ సోసైటీ ఉపాధ్యక్షులు కె. నిరంజన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రత్యేకంగా ఉపాధ్యక్షులు కె. నిరంజన్ "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నుమాయిష్‌కోసం చేపడుతున్న ఏర్పాట్ల గురించి వివరించారు. ఎగ్జిబిషన్ మైదానంలో ప్రత్యేకంగా పారిశుధ్యం,పరిశుభ్రతకు పెద్దపీటం వేశామని, 300 మంది వాలంటీర్లు వివిధులు నిర్వహిస్తున్నారని,సందర్శికులకు అందుబాటులోనే టాయిలె ట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కె. నిరంజన్ తెలిపారు. ఫైర్ సేఫ్టినికూడ కట్టుదిట్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేకంగా ఈ మైదానం ప్రాంగణంలోనే ఫైర్ శాఖ తరపున రెండు ప్రత్యేక ఫైరింజన్లు అందుబాటులో ఉంటాయని,తాగునీటి సమస్య లేకుండా జలమండలి అధికారులు ప్రత్యేకంగా ప్రతినిత్యం తాగునీటి ప్యాకెట్లనుకూడ పంపిణీ చేస్తుందని,8 ప్రాంతాల్లో ప్రత్యేకంగా సందర్శకుల సౌకర్యార్థం ఉచితంగా పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నుమాయిష్‌ను ఎంతో దిగ్విజయంగా నిర్వహించేందుకుగాను వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో సర్వం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సందర్శకులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, సకల సౌకర్యాలతో విశాలమైన రోడ్లు, శానిటేషన్,నాలుగు అంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని,24 గంటలపాటు తమ సిబ్బంది భద్రతలను పర్యవేక్షిస్తుంటారని ఆయన చెప్పారు. వైఫై సిస్టమ్ కనెక్టివిటీ సదుపాయం కల్పించడం జరిగిందని, ఇంటర్నల్ సెక్యూరిటీద్వారా 24 గంటలపాటు సోసైటీ పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు ప్రధానంగా ఆర్. అండ్ బి.శాఖ,లా అండ్ పోలీస్,ట్రాఫిక్,సెక్యూరిటీ వింగ్,బల్దియాలోని విభిన్న విభాగాలు, ఫైర్ డిపార్టుమెంట్,విద్యుత్ శాఖ,హెల్త్ అండ్ మెడికల్ శాఖ,జలమండలి,రెవెన్యూ విభాగంవంటి ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తికావస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం సందర్శకులను ఎంతో ఆహ్లాదపరిచేందుకు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అయిన కూచిపూడి,భరతనాట్యం,కవి సమ్మేళనం,ముషాయిరావంటి కార్యక్రమాలను ప్రదర్శన ప్రాంగణంతోపాటు వివిధ ప్రాంతాల్లోకూడ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని కె. నిరంజన్ తెలిపారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకుగాను అత్యుత్తమ పోటీలను ప్రతి శనివారం, ఆదివారం రోజుల్లో విద్యార్థులకు, మహిళలకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ నుమాయిష్‌కు నగరంతోపాటు దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని,ఇక్కడి నుమాయిష్‌ను తిలకించేందుకు నగరంతోపాటు రాష్ట్రంనుంచేగాక దేశంలోని విభిన్న రాష్ట్రాలనుంచికూడ ఇక్కడి ఎగ్జిబిషన్‌కు ఎంతో ఆనందోత్సవంతో కుటుంబ సమేతంగా వచ్చి తిలకించి ఎంతో ఆనందపడతారని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలైన సంగీత నృత్య ప్రదర్శననుకూడ ఏర్పాటు చేస్తున్నారు. జనవరి,7వ తేదిన కేవలం మహిళలకోసమే ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని, ఆరోజు కేవలం మహిళలకే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తగిన ప్రవేశం ఉటుందని,ఈ సందర్భంగా విచ్చేసిన మహిళా సందర్శకులకు మరింత వినోదాన్ని అందించేందుకుగాను ప్రత్యేకంగా ఆర్కెస్ట్రాతోపాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలనుకూడ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసారి ఎగ్జిబిషన్ సోసైటీ తరపున ప్రత్యేకంగా అటు సందర్శకులకు, ఇటు స్టాల్ నిర్వాహకులకు 24 గంటలపాటు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను అందుబాటులో ఉంచి,ప్రత్యేకంగా యశోద కార్పొరేట్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు,ఎగ్జిబిషన్ సోసైటీకి చెందిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.46 రోజులపాటుకొనసాగే తమ నుమాయిష్‌కు ఏప్పటి మాదిరిగానే సందర్శకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,స్టాళ్ళ నిర్వాహకులు,స్వచ్ఛంధ సంస్థలు పూర్తి సహకారం అందజేయాలని,ఎగ్జిబిషన్ సోసైటీ నిర్వహించే ఈ ప్రదర్శన కేవలం పేద,మధ్య తరగతికి చెందిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్నామని,తమ సోసైటీలోని వివిధ విభాగాలవారుసైతం సేవాభావంతో సోసైటీ తరపున తమవంతు సహకారం అందిస్తున్నారని ఎగ్జిబిషన్ సోసైటీ వైస్ ప్రెసిడెంట్ కె. నిరంజన్ తెలిపారు..

## బాలికపై లైంగిక వేధింపు కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తూ తనకిచ్చి పెళ్లి చేయాలని బాలిక తండ్రికి సన్నిహితంగా ఉన్న ఫోటోలు పంపి బెదిరించిన భార్గవ్ కుమార్.సైదాబాద్ హరిజన వాడ పూసల బస్తీ లో భార్గవ్ కుమార్ ఓలా బైక్ డ్రైవర్ పనిచేస్తాడు.భార్గవ్ కుమార్ కు వివాహం చేసుకొని ఒక బిడ్డకు తండ్రి అయినప్పటికీ తన ఇంటిలో 2019 లో అద్దెకి ఉంటున్న వ్యక్తి మైనర్ కుమార్తెతో శృంగార సంబంధం పెంచుకొని అత్యాచారం బెదిరింపు మరియు వేధింపులకు పాల్పడ్డాడు. బాలికను రెండుసార్లు యాదగిరిగుట్టకు తీసుకెళ్లి అక్కడ లైంగిక సంబంధం పెట్టుకొని బాలిక తండ్రికి సన్నిహితంగా ఉన్న ఫోటోలు పంపి తనకు ఇచ్చి పెళ్లి చేయాలని డిమాండ్ చేసి బెదిరించాడు.బాలిక తండ్రి సైదాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా భార్గవ్ కుమార్ పై సైదాబాద్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.భార్గవ్ కుమారుకు శుక్రవారం నాంపల్లి కోర్ట్ 20ఏళ్ల కఠిన కారాగర శిక్ష మరియు ఐదువేల జరిమానా విధించడం జరిగింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు : కార్పోరేటర్ స్వర్ణరాజ్



కాప్రా,మేజర్ న్యూస్.. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి పేర్కొన్నారు. శుక్రవారం కాప్రా తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కార్పోరేటర్ స్వర్ణరాజ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,కాంగ్రెస్ నాయకులు జగదీష్,తోటకూర శ్రీకాంత్,పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి,బాబురావు,సంతోష్ చారి,సత్యనారాయణ,శ్రీహరి,సురేందర్ రెడ్డి,మురళీ,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అందించడమే తమ లక్ష్యం : సీఐ. నరసింహరాజు



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓ వైపు శాంతిభద్రతల పరిరక్షణకు విశేష కృషిచేస్తూనే మరోవైపు ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువై, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సమర్థవంతమైన సేవలతో భద్రతకు భరోసానివ్వడమే తమ లక్ష్యమని బాలానగర్ సీఐ. నరసింహరాజు పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గిరినగర్ లో స్థానిక బస్తివాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కేంద్రాన్ని మాజీ కౌన్సిలర్లు వంగాల చంద్రమ్మ, పి.నరసయ్యతో కలిసి సీఐ. నరసింహరాజు సీసీ కెమెరాలను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. ఒక్క సీసీ కెమెరా నిఘా వేయి కళ్ళతో సమానమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన బస్తి వాసులను అభినందించారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి అనుమానం వచ్చిన తమకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సరిత, గుడి కమిటీ అధ్యక్షులు డి. యాదగిరి, ప్రధాన కార్యదర్శి జి. సంతోష్, ఉపాధ్యక్షులు వంగాల శ్రీనివాస్, సలహాదారులు టీ.మల్లేష్ ముదిరాజ్, డి.అంజయ్య, పి. విజయ ప్రకాష్, పి.భరత్, స్థానిక నాయకులు పోచయ్య, రమ్మీ గౌడ్, నయీమ్, శ్రీకాంత్, అయూబ్, అఫ్జల్, అశోక్, బొంబాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్జిమండి ఉప్పరబస్తీలోని శ్రీలక్ష్మినర్సింహ్మాస్వామి భక్త సమాజం సన్నిధానంలో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ





అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః కార్వాన్ సబ్జిమండి ఉప్పరబస్తీలోని శ్రీలక్ష్మినర్సింహ్మాస్వామి దేవాలయం భక్త సమాజం గోవింద్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. కన్య స్వామి సాయినంద్ కుటుంబ సభ్యులతో శ్రీలక్ష్మినర్సింహ్మాస్వామి దేవాల యంలో మహాపడిపూజ కర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాము లందరు భక్తిశ్రద్ధలతో భక్తి పాటలు పాడి,అనంతరం సామూ హికంగా నృత్యాలు భక్తులందరిని ఎంతో ఆకట్టుకంంది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషతో దేవాలయ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ పూజా వేడుకల్లో శ్రీలక్ష్మి నర్సింహ్మాస్వామి భక్త సమాజ సన్నిధానం మహా గురుస్వామి మోగిలి గోవింద్‌సాగరగురుస్వామి శ్రీనాథ్ గురుస్వామి, కునాల్ శత్రుసింగ్,కార్తీక్ పేరు స్వాములు కెమోజు శ్రీనివాస్,నాగేష్, రాజు, కన్య స్వాములు సాయినంద్,మల్లికార్జున్, వెంకటేష్,రిషీ, శ్రీలక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయ కమిటీ చైర్మన్,ఉప్పర్‌బస్తీ అధ్యక్షులు ఆవుశెట్టి శ్యామ్‌సుందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి భవీన్‌కుమార్, ఆకుల రాజు, గిరిధర్ సాగర్, ఆవుశెట్టి ప్రేమ్‌సాగర్,ఆవుశెట్టి చిన్న,ఆకుల లక్ష్మణ్‌తోపాటు స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ స్టాళ్ళ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ జి. విజయ్‌కుమార్–సోసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జనవరి,1వ తేదినుంచి ప్రారంభం అవుతున్న 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను పురస్కరించుకుని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపడుతున్న స్టాళ్ళ నిర్మాణ ఏర్పాట్ల పనులు,ఇతర ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా ఎగ్జిబిషన్ సోసైటీ గౌరవ కార్యదర్శి సురేందర్‌రెడ్డితోకల్సి ఎగ్జిబిషన్ ప్రాంగణంను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా సోసైటీ గౌరవ కార్యదర్శి సురేందర్‌రెడ్డి,ఎగ్జిబిషన్ ప్రాంగణంలో చేపడుతున్న విభిన్న స్టాళ్ళ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. నుమాయిష్‌కువచ్చే సందర్శకులకు ఏలాంటి ఇబ్బందులు,ఆసౌకర్యం కలుగకుండా సోసైటీవారు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని, తమ పోలీసుల తరపున శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో గట్టీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఇన్‌స్పెక్టర్ జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా సోసైటీ గౌరవ కార్యదర్శి సురేందర్‌రెడ్డి వివరించారు.

# వివిధ ఆధ్యాత్మిక సిద్ధాంతాల సాహిత్యం బుక్ ఫెయిర్‌లో...!

## డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కె.యం.ప్రతాప్ కొనియాడారు. శుక్రవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ పాల్గొని దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ, అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చులేనిదని, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ కాజా, మేకల ఎల్లయ్య , షేక్ బాబు మియా, పాషా, వాజిద్, నారాయణ, మజర్, సోహెల్, ముంతాజ్ పాల్గొన్నారు.

## మంద కృష్ణ యాచించడం కాకుండా, దళితుల రాజ్యాధికారం కోసం శ్రమించాలి



**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : 30యేళ్ళ నుండి ఎస్సి లను రాజకీయ అధికారానికి దూరం చేసి, ఎస్సి కులాల్లోని, రెండు బలమైనవర్గాల మధ్య ఆరని మంటలు రేపిన మందకృష్ణ, మాలల్ని మనువాదులుగా ముద్రవేస్తూ, విషప్రచారం చేస్తున్న మంద, మనువాదుల కాళ్ళు మొక్కినప్పుడే నీ ఆత్మ గౌరవాన్ని కోల్పోయా వని పబ్బతి శ్రీకృష్ణ ఆరోపించారు. శుక్రవారం భాషీర్ భాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ల్లో ఆయన మాట్లాడుతూ, నిమ్న వర్గాలు అధికారం సంపాదించాలని బాబాసాహెబ్ దళితులు, ఆదివాసి, బి. సిల కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తే, మంది కృష్ణ అడుక్కునే పని మానక పోవడం అత్యంత సిగ్గుచేటని పబ్బతి దుయ్య బట్టారు. మంద కృష్ణ పోరాటం తాజ్యాధికారం కోసమైతే, మాలలు నీ వెంట ఉంటారు. 2029లో మనమే అధికారం పొందుతామని మంద కృష్ణ కు తెలియపరిచారు. 60 నిండాయని, ఇకనైనా భాద్యత గుర్తేరగాలని, మీవైఖరి ఇప్పటికైనా మార్చొకొని ఐక్య ఉద్యమలతో అధికారం సాధించుకుందామని పి వి రావు శిష్య నిగ మీకు సూచనలు చేస్తున్నానని పబ్బతి విజ్ఞప్తి చేసారు. మనకు మనమే తిట్టుకుంటూ జాతికి తీరని అన్యాయం చేస్తున్నామని, ఈ సూచనలు గతంలో పి వి రావ్ మీకు చెప్పారని గుర్తు చేశారు. ఐనా సరే మీరు మార లేదు. ఇప్పడైనా మారాలని ఆశిస్తున్నామన్నారు.

## ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ : టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, ఆర్బీఐ గవర్నర్ గా ఎన్నో కీలక పదవుల్లో విశిష్టమైన సేవలు అందించారని టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతమాత ముద్దబిడ్డ, ఆర్థిక సంస్కరణవేత్త మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాలమరణానికి చింతిస్తూ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ మాట్లాడుతూ ఆర్.బి.ఐ డైరెక్టర్ గా, ఆర్.బి.ఐ గవర్నర్ గా, ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకునిగా, భారత దేశం ప్రధానమంత్రిగా కష్టకాలంలో ఈ దేశాన్ని ఆర్థిక మాంధ్యం నుండి అభివృద్ధివైపు పరుగులు పెట్టించిన మార్గదర్శకుడు, నిరాడంబారుడు, నిస్వార్ధపరుడు అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్రావు, రాజేష్ గౌడ్,పి అర్ నాయుడు, మణి గౌడ్, లడ్డు సాయి, 114 యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భార్గవ్, శివ, షణ్ముఖ సాయి, అంజి, ప్రసాద్, టీజీర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, కంట్రోలర్స్ స్వచ్ఛందంగా పాల్గొని ఆ మహనీయునికి నివాళులు అర్పించారు.





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃశ్యామాచరణ్ సనాతన మిషన్ యోగిరాజ్ శ్యామచరణ్ మిషన్ కు సంబంధించిన స్టాల్లో –ఎవరు ఈ శ్యామాచరణులు (యోగాచార్య డా.అశోక్‌కుమార్ ఛటర్జీ),శ్యామాచరణుల క్రియాయోగము మరియు అద్వైతవాదము పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. మిషన్ ప్రచురించిన పుస్తకాలు బుక్‌ఫెయిర్‌లో ప్రత్యేకస్టాల్లో ఉంచారు.సత్యము, దయ ,సహనము బోధించిన 'ఫాలున్ దాఫా' ఫాలున్ గాంగ్ ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటుచేసి సాహిత్యాన్ని అందిస్తున్నారు. ఒక వ్యక్తి సత్యం, దయ, సహనములచే విశ్వసూత్రాలననుసరించి తన శరీరం, హృదయం, మనస్సు అంతఃకరణ యొక్క సంస్కరణ లేక ఉన్నతీకరించుకోవడానికి దోహదం చేసే అత్యున్నత ఆధ్యాత్మిక సాధనే ఫాలున్ దాఫా అని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. కుప్పిలి పద్మ సంపాదకత్వంలో మీటూ కథలు బుక్‌ఫెయిర్‌లో లభిస్తున్నాయి.1895లో ఏపీ మదనపల్లిలో జన్మించి ప్రపంచమంతా పర్యటించి వివిధదేశాల ప్రజల జీవన శైలిని,ఆలోచన సరళిని ప్రభావితం చేసిన అత్యంత ఆధునిక తత్వవేత్త జిడ్డుకృష్ణమూర్తి. ఈ మహనీయుని ప్రసంగాలను తెలుగు, ఇంగ్లీషులో పుస్తకాలుగా తీసుకువచ్చారు' కృష్ణమూర్తి ఫౌండేషన్ (ఇండియా)' ప్రతినిధులు . బుక్‌ఫెయిర్‌లో ఈ పుస్తకాలకు విశేష ఆదరణ లభిస్తుంది. శక్తిపీఠం శ్రీసంత్ మఠ మూల మహబూ సంస్థానం నారాయణపేట –శక్తిపీఠం ట్రస్టు ప్రచురించిన డైరీలు, శ్రీమాతానామ లేఖన లోక కళ్యాణ మహాయజ్ఞంకు సంబంధించిన రాత పుస్తకాలు బుక్‌ఫెయిర్‌లో లభిస్తున్నాయి. తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్టు తెలుగు, ఇంగ్లీషులో ఇస్లాం సాహిత్యాన్ని బుక్‌ఫెయిర్‌లో అందిస్తున్నారు. 358 టైటిల్స్ అందుబాటులో ఉన్నాయి. ఇస్లాంపై ఇతర మతస్తులకు సరైన సైద్ధాంతిక భూమికను ఈ పుస్తకాలు అందిస్తున్నాయి. క్రైస్తవులకోసం ఉచిత బైబిల్స్‌ను వివిధ సైజుల్లో అందిస్తుంది ఓ క్రైస్తవ సంస్థ ఓప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటుచేసి!జెడ్‌పీహెచ్ఎస్ నాగోల్ కు చెందిన బాలలు,ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలల బాలికలు తయారు చేసిన వివిధ కళాకృతులు, మేకప్ సౌకర్యాలను ఓ ప్రత్యేక స్టాల్లో 'పాఠశాల విద్యాశాఖ' విద్యయే ప్రగతికి తొలిమెట్టు స్టాల్లో అందుబాటులో ఉంచారు. సిరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెయింటింగ్ శిక్షణా వివరాలు, పెయింటింగ్స్‌ను ఓ స్టాల్లో ప్రదర్శనకు ఉంచారు. సైన్స్ పరికరాలు, పిల్లల బొమ్మలు, బాలసాహిత్యం –తెలుగు,హిందీ, ఇంగ్లీషులో , ఇంగ్లీషు నవలలు, ఫిక్షన్ నవలలు బుక్‌ఫెయిర్‌లో అందుబాటులో ఉన్నాయి. తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ఓ ప్రత్యేక స్టాల్లో యూనివర్సిటీ ప్రచురించిన పుస్తకాలను ప్రదర్శన అమ్మకానికి ఉంచారు.పుస్తకాల కొనుగోలు సందర్భంగా సందర్శకులు ఆసక్తికరంగా వివిధ అంశాలను చర్చించుకుంటున్నారు.సాహిత్యం,కళలు, యుద్ధాలు, మతం, లౌకికత్వం గూర్చిన, ఆధ్యాత్మిక విషయాలగూర్చిన చర్చలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. బుక్‌ఫెయిర్‌లో ప్రసిద్ధ పుస్తకాలకు నకిలీ పుస్తకాలు కూడా అమ్ముడవుతున్నాయని పలువురు పబ్లిషర్స్ ఆరోపిస్తున్నారు. సందర్శకులు ఒకసారి బుక్‌ఫెయిర్ ప్రాంగణంలోకి వచ్చాక చివరిదాకా చూడాల్సి వస్తుందని, ముసలి వారు , అనారోగ్యంతో ఇబ్బంది పడేవారు మధ్యలో వెళ్ళిపోవడానికి బారికేడ్లు అడ్డువస్తున్నాయని బారికేడ్ల మధ్యన అటు ఇటు తిరిగే స్వేచ్ఛ ఉండేలా చూడాలని సందర్శకులు కోరుతున్నారు. గ్రౌండ్‌లో కూర్చోవడానికి మధ్యమధ్యలో వీలైనన్ని కుర్చీలుకానీ బెంచీలు కానీ వేయాలని సూచిస్తున్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే మల్లారెడ్డిల ఆశీస్సులు పొందిన కార్పోరేటర్ మేక లలితయాదవ్





జవహర్ నగర్ , మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 19వ డివిజన్ కార్పోరేటర్ , మేడ్చల్ జాగృతి మహిళ కన్వీనర్ మేక లలితయాదవ్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి , ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలను వారి నివాసాల్లో కలిసి ఆశీస్సులు పొందారు. కార్పోరేటర్ చేత కేక్ కట్ చేయించి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా దృక్పథంతో పేదలకు అండగా నిలవాలని వారు పేర్కొన్నారు. వారిని కలిసివారిలో మేక జయంత్‌యాదవ్, మహిళలు ఉన్నారు.

## ఆర్థిక మేధావి ఆత్మకు శాంతి చేకూరాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల సృష్టికర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని హిమాయత్ నగర్ లో పలువురు కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేశారు. శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక మేధావి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, జి. రామన్ గౌడ్ , ఉమామహేశ్వర్, రాజేంద్రప్రసాద్, రవీందర్, శివకుమార్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఓం ప్రకాష్, కృష్ణ, అఖిల్, పురుషోత్తం, అభిషేక్, జి ఆర్ సందీప్, శేఖర్, సుజాత, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పెప్టైడ్, న్యూక్లియోటైడ్‌లలో అపార అవకాశాలు


**ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ నవీన్ క్లినికల్ డేటా సైన్స్ పై ముజీబుద్దీన్ చర్చాగోష్ఠి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పెప్టైడ్ లు, న్యూక్లియోటైడ్ లలో అపార వాణిజ్య, పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఔషధ పరిశ్రమలో వాటికి ప్రాధాన్యం పెరుగుతోందని డాక్టర్ కె. నవీన్ కుమార్, సీనియర్ టెక్నికల్ సేల్స్ మేనేజర్, రికీ గ్లోబల్ ట్రేడింగ్ జోస్యం చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'వర్తమాన ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలు: పెప్టైడ్స్, బయోసిమిలర్స్' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వచ్చే ఏడాది నాటికి ఆ పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, వృద్ధి రేటు 10 నుంచి 12 శాతం ఉంటుందని ఆ రంగ నిపుణుడు డాక్టర్ నవీన్ అంచనా వేశారు. మనదేశంలో పెప్టైడ్ మార్కెట్ 2024 నుంచి 2030 వరకు వార్షిక వృద్ధి రేటు 13.9 శాతం ఉంటుందన్నారు. అదే విధంగా ప్రపంచ పెప్టైడ్ థెరప్యూటిక్స్ మార్కెట్ విలువ 2033 నాటికి 5.9 శాతం వృద్ధి రేటుతో 76.11 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని జోస్యం చెప్పారు.పెప్టైడ్ చికిత్సా సామర్థ్యాలను వివరిస్తూ, ల్యాబ్–ఉత్పత్తి చేసిన మానవ ఇన్సులిన్, గ్రోత్ హార్మోన్ తో సహా వివిధ వ్యాధుల చికిత్సలో వాటి కీలక పాత్రను డాక్టర్ నవీన్ ప్రముఖంగా ప్రస్తావించారు. క్లినికల్ డేటా సైన్స్ భవిష్యత్తు: ఉద్భవిస్తున్న ధోరణులు, అవకాశాలు' అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో క్లినోసోల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.ఎస్.ముజీబుద్దీన్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఔషధ పరిశ్రమలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధన–అభివృద్ధి, క్లినికల్ ట్రయల్స్, ఔషధ అభివృద్ధి,ఫార్మాకోవిజిలెన్స్, తయారీ, నియంత్రణ వంటి పలు రంగాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, ఆయా రంగాలకు తగిన నైపుణ్యాలను అలవరచుకోవాల న్నారు.రెజ్యూమ్ తయారీ, స్మార్ట్ హైరింగ్ పద్ధతులు, నెట్ వర్కింగ్ ప్రాముఖ్యతలను ఆయన వివరించారు. అంతేగాక, ఆధునిక ఇంటర్వ్యూ పద్ధతులు, యజమాని అంచనాలను ప్రస్తావించారు. పోటీ ఉద్యోగ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు ఆచరణాత్మక వ్యూహాలను అందించారు. క్లినికల్ డేటా సైన్స్, డేటా ఆధారిత ఆరోగ్య సంరక్షణ వంటివి వేగంగా వృద్ధి చెందుతున్న రంగాలుగా ముజీబుద్దీన్ పేర్కొన్నారు. విడివిడిగా జరిగిన ఈ కార్యక్రమాల అతిథులిద్దరినీ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శివకుమార్ స్వాగతించి, సత్కరించగా, డాక్టర్ శ్రీకాంత్ గటాడి వందన సమర్పణతో ముగిశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్ కూడా ఇందులో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కమ్మరిపల్లె పద్మా సురేఖ-కె.ఎం.కిరణ్‌కుమార్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్,కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డు సూపరింటెండెంట్ కమ్మరిపల్లె కమలాదేవి,కమ్మరపల్లె సుందర తిరుమలాచార్యల ముద్దుల కుమారుడు అయిన నగర సి.సి.ఎస్. విభాగం ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్,కోడలు కె.పద్మా సురేఖల ముద్దుల కూతురు అయినా నూతన వధువు కమలా కావ్య కిరణ్,పోలుదాసు కోమల అండ్ శ్రీరఘు బాబుల సుపుత్రుడు,నూతన వరుడు అయిన రాహుల్ సాయిల వివాహ వేడుకలు గురువారం ఆవుటర్ రింగ్ రోడ్డు కొత్వాల్‌గూడ-హిమాయత్‌సాగర్ రోడ్డులోగల "ఆనంద కన్వెన్షన్"లో అంగరంగ వైభవంగా జరిగింది. బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలమధ్య ఘనంగా కమ్మరిపల్లెవారి వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎం.పి. ఈటెల రాజేందర్, ఏమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,ఖైరతాబాద్ ఏమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు పలువురు ప్రముఖులు,పోలీసు ఉన్నతాధికారులు,వివిధ పార్టీలకు చెందిన నేతలు,కుల సంఘాల ప్రతినిధులు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,బంధు,మిత్రులు,ఆత్మీయులు పెద్ద సంఖ్యలో వివాహ వేడుకల్లో పొల్గొని నూతన వధూ-వరులమీద అక్షింతలుచల్లి మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సి.సి.ఎస్. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ప్రత్యేకంగా వివాహ వేడుకలకు విచ్చేసిన వారందరిని ఎంతో ఆప్యాయతగా పలకరించి,ఆలింగనం చేసుకుని,అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలకు జంట నగరాలు,గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచేగాక, ఇతర రాష్ట్రాలనుంచి,విదేశాలనుంచిసైతం బంధు,మిత్రులు, అత్మీయులు విచ్చేసి,నూతన వధూ-వరులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

వివాహ వేడుకల ప్రాంగణం అంతా సరికొత్త శోభను తలపింపజేసింది. వివాహ వేడుకల ప్రాంగణం ఒకవైపు ఏత్తు కొండలు.... మరోవైపు హిమాయత్‌సాగర్ దృశ్యాలు కొలనులు.... స్వచ్ఛమైన చల్లని గాలిని ప్రసాదించే విభిన్న చెట్ల సముదాయం ఎంతో చూడముచ్చటగల ప్రశాంత వాతావరణం సభికులందరిని ఈ ప్రాంగణం ఎంతో ఆకట్టుకుంది. వివాహ వేడుకలకు వచ్చిన వారిలో చాలా మంది ఇక్కడి చల్లని ప్రశాంత వాతావరణంకు ఫిదా అయి,గంటలసేపువరకు ఇక్కడే సేదతీర్చుకుని,ప్రశాంతంగా,ఏలాంటి టెన్షన్ లేకుండా ఎంతో ఆనందంగా గడపడంవంటి దృశ్యాలు కనిపించాయి. అందరిలోను....ఔరా .... ఆహా! ఏమి వాతావరణం, ఇంతటి స్వచ్ఛమైన గాలి నగరంలో లభించడం చాలా తక్కువ అంటూ ఇక్కడి అందమైన హిమాయత్‌సాగర్ దృశ్యాలుచూసి ఒకరినొకరు చర్చించుకోవడం కనిపించింది.

### శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో

# ముగిసిన మండల పూజలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవలయంలో గత మూడు నెలలుగా నిత్య పూజలు, అయ్యప్ప మహాపడి పూజలు, ఘనంగా నిర్వహిస్తూ, స్వాములకు నిత్యన్నదానంతో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కళకళలాడుతూ ఉండేది. నేటితో మండల పూజ ముగింపు అత్యంత ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పుర వీధుల్లో ఊరేగిస్తూ అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జి.వనజ లక్ష్మణ్‌గౌడ్, ఆలయ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ గౌడ్, బాలకృష్ణ, కాశీరావు, విజయ్ కుమార్, తివారి, సత్యనారాయణ, నాగరాజ్, సోమేష్, గోవింద్, సురేష్, బబ్బులు గౌడ్, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనస్థాపంతో ఇంట్లో నుండి బయటకు వెళ్లిన అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ రవిశంకర్ కాలనీకి చెందినరవిశంకర్ కాలనీ గోకల వెంకటేష్ ఈనెల 25వ తేదీన తన అన్న పోకల గాబ్రెల్ క్రిస్మస్ పండుగకి ఇన్వైట్ చేశాడు. వెంకటేష్ వెళ్దాం అని తన భార్య పల్లవితో చెప్పగా, దానికి తను నేను రాలేననీ, ఆరోగ్యం బాలేదు మీరు వెళ్ళండి అని సమాధానం చెప్పగా, వెంకటేష్ మనస్థాపం చెంది ఆఫీస్ కి వెళ్తున్న అని చెప్పేసి వెళ్లాడు. రాత్రి అయినా కూడా ఇంటికి రాలేదు. అనుమానం వచ్చి రాత్రి 11:30 నిమిషాలకు ఇంటి ఓనర్ దగ్గర మొబైల్ ఫోన్ తీసుకొని తన భర్త పోకల వెంకటేష్ కి ఫోన్ చేయగా ఆయన ఫోన్ ఎత్తలేదు. మరుసటి రోజు ఉదయం ఫోన్ చేయగా నేను తన భర్త పోకల వెంకటేష్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. చుట్టుపక్కల ప్రాంతాలలో, వాళ్ళ బంధువుల దగ్గర, వాళ్ళ అన్న ఇంటిదగ్గర వెతకగా ఎటువంటి ఆచూకీ లభించలేదు. పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర ప్రసాద్ వర్మను సత్కరించిన వర్కల సత్యనారాయణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఛత్రీనాక పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా నాగేంద్ర ప్రసాద్ వర్మ పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,సౌత్ జోన్ పీస్ కమిటీ ప్రతినిధి వర్కల సత్యనారాయణ మర్యాద పూర్వకంగా నూతన ఇన్‌స్పెక్టర్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. నూతన ఇన్‌స్పెక్టర్‌ను సత్కరించిన వారిలో ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర కార్యదర్శి ఏ. శివకుమార్,సౌత్ జన్ పీస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంరాజ్, పీస్ కమిటీ సభ్యులు నర్సింహాగౌడ్,శివరాణి,శ్రీనులు ఉన్నారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ ఛత్రీనాక పోలీస్ స్టేషన్ పరిసరాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇరు మతాల పండుగల్లో ఇరు మతాలకు చెందిన వారు పాల్గొని,మతసామరస్యాన్ని కాపాడడమేగాక, స్థానిక పోలీసులకుకూడ ప్రజలనుంచి పూర్తి సహకారం అందజేస్తున్నామని,నూతన ఇన్‌స్పెక్టర్‌కు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో తమ బస్తీ ప్రజల తరపున పూర్తి సహకారం అందజేస్తామన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవినుంచి తొలగించాలి : ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃభారత పార్లమెంట్ సాక్షిగా,భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌ను చట్ట సభలోనే అవమానపర్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను,సత్వరమే కేంద్ర మంత్రవర్గంనుంచి బర్తరఫ్ చేసి,భారత రాజ్యాంగ ప్రతిష్టను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర ఏస్సీ,ఏస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశఃలో ఎస్.పి.ఆర్.మల్లేష్‌కుమార్ మాట్లాడుతూ ...సాక్షాత్తూ భారత రాజ్యాంగాన్నే రచించిన డా. బి.ఆర్.అంబేద్కర్‌ను చట్టాలు చేసే,చట్ట సభలోనే అంబేద్కర్‌ను అవమాన పరిచేవిధంగా వివాదస్పద వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పదవిలో కొనసాగే నైతిక హక్కును పూర్తిగా కోల్పోయాడని ఆయన ఏద్దేవా చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్‌ను దేశ,విదేశాల్లోసైతం ఆయనపట్ల ఎంతో అభిమానం,ఆత్మీయతను చూపుతారని, ఆలాంటి మహోన్నతమైన వ్యక్తిపట్ల కేంద్ర మంత్రి చట్ట సభలోనే అంబేద్కర్‌ను కించపరిచేవిధంగా మాట్లాడడం ఆయనకు తగదని, ఇది ఆయన అహంకారానికి, ఆవివేకానికి తగిన నిదర్శనమని ఆయన చెప్పారు. చట్టాలపట్ల ఎంతో హుందగా వ్యవహారించవల్సిన కేంద్ర హోం మంత్రియే,ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించిన డా. బి.ఆర్. అంబేద్కర్‌పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతో సిగ్గుచేటు విషయమని, ఆయన వ్యాఖ్యలు యావత్తు దేశ ప్రజలనే ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంపట్ల,రాజ్యాంగాన్ని రచించిన వారిపట్ల కేంద్ర హోం మంత్రి ఈ విధంగా వివాదస్పద వ్యాఖ్యలు చేయడం ఎంతో దురదృష్టకరమైన విషయమని,ఇలాంటి వారివల్ల భారత రాజ్యాంగానికే చెడ్డపేరును తీసుకువస్తోందని ఆయన ఏద్దేవా చేశారు.

# ఇంట్లో గొడవపడి వెళ్లిన మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఇంట్లో గొడవ పడి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ పరిధిలోని నంది హిల్స్ కాలనీ బద్దుల సతీశ్ భార్య పారిజాతకు మధ్య చిన్నచిన్న గొడవలు ఉన్నాయి. శుక్రవారం సతీశ్ తన తల్లిని చూసేందుకు వెళ్లావని, పిల్లలను కూడా ఆమెతో మాట్లాడించావని భర్తతో గొడవ పడింది. ఉదయం 8 గంటలకు బయటకు వెళ్లింది. దీంతో సతీశ్ పారిజాత కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతుకగా ఆచూకీ లభించకపోవడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఇమ్మిగ్రేషన్ అంతర్జాతీయ చట్టపరమైన విషయాలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ న్యాయ సంస్థ గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్, హైదరాబాద్, నాలెడ్జ్ పార్క్ లో కొత్త బ్రాంచ్ సర్వీసెస్‌ను అద్దంకి దయాకర్ తెలంగాణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, సుధా జైన్ సోషలైట్, నరేష్ ఎం గెహి ముఖ్యతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంక్లిష్ట ఇమ్మిగ్రేషన్, అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను ప్రతిబింబిస్తూ చేసే వ్యక్తులు, కుటుంబాలు వ్యాపారాలకు వ్యక్తిగతీకరించిన, సమర్ధవంతమైన, అత్యాధునిక న్యాయ సేవలను అందించడంలో మా సంస్థ ముందుంటుంది.భారత్, అమెరికా మధ్య ఇమ్మిగ్రేషన్ సంబంధిత వ్యవహారాలు, ఇబ్బందులు తొలగించి కుటుంబం, బిజినెస్, వ్యక్తిగతంగా వివిధ రకాల వీసాల సమస్యల పరిష్కారంలో గేహిస్ ఇమ్మిగ్రేషన్ ప్రత్యేకం.భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య అంతరాన్ని తగ్గించే మ ప్రయాణం గేహిస్ ఇమ్మిగ్రేషన్‌కు ముఖ్యమైన మైలురాయి, ఎదుగుదల ఆవిష్కరణలు, అవకాశాలు అమెరికాకు అందించడంలో భారతదేశం ఎపుడు అగ్రగామిగా వుంటుంది.

# చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

హయత్ నగర్, మేజర్ న్యూస్ః రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ యువకుడు మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్‌సాహెబ్‌నగర్ కాలనీకి చెందిన నవీళ్ల సాయికుమార్(25) పెయింటింగ్ పని చేస్తూ చదువుకుంటున్నాడు. ఈ నెల 19న రాత్రి సాయికుమార్?తన స్నేహితుడు మంజునాథ్‌తో కలిసి సామా నగర్ నుంచి భాగ్యలత వైపు వస్తుండగా, శాంతి నగర్ వద్దకు రాగానే ఏకుల శ్రీధర్? తన కారును అతివేగంగా, నిర్లక్ష్యం, అజాగ్రత్తగా నడుపుతూ వారి బైక్?ను ఢీకొట్టాడు. దీంతో సాయికుమార్, మంజునాథ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయికుమార్ మృతి చెందాడు. అతడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.